# ఉద్యోగం

పతివాడ మార్కండేయులు

"చెల్లాయ్...."

"ఆఁ వస్తున్నా!" లోపలనుండే సమాధానమిచ్చింది లలిత.

"త్వరగా రావాలి!" సుబ్బారావు మళ్ళీ పిలిచాడు.

"ఏఁవిటన్నయ్యా?" అంటూ బయటకు వచ్చింది లలిత.

"అహ....ఏం లేదు. అప్లికేషను పోస్టు చేయాలి....ఒక రూపాయి...." అంటూ సుబ్బారావు సిగ్గుతో నసిగాడు.

స్నేహితురాలు తన వద్ద వుంచుకున్న డబ్బులో రెండు రూపాయిల నోటు తీసి అందించింది లలిత.

సుబ్బారావు విస్తుపోయాడు. "ఒకటి చాలమ్మా...."

"పర్వాలేదు ఉంచనీ అన్నయ్యా!" చేతిలో కుక్కింది.

చేతకానితనం చేపట్టిన ఉపవృత్తకు అవమాన భారంతో. వంచిన తల ఎత్తకుండా. ఆ నోటు లలిత చేతిలో పెట్టి, వడి వడిగా బయటకు వెళ్ళిపోయాడు సుబ్బారావు.

అన్నయ్య అనుభవిస్తున్న బాధను గ్రహించగల లలిత మనసు చివుక్కుమంది. ఎదలోనే అణచుకోవాలనుకున్న ఆవేదన అందులో వుండనంటూ-ముత్యాల బిందువుల్లా కన్నుల చుటూ నయగారం చేయసాగింది.

* * *

జగన్నాధంగారి పోషణలో ఆ కుటుంబంలో కష్టాలెలా వున్నా. తన పిల్లలకు మాత్రం అతి సామాన్యంగా చదువులు సాగాయి సుబ్బారావు బి. కాం ఫైనల్‌కు వచ్చేడు. లలిత హైస్కూలు చదువు పూర్తయింది. అంతలో జగన్నాధంగారి జీవితంలో కలసి రావల్సిన కాలం కాటు వేసింది. అతని మరణం ఆ కుటుంబాన్ని పెద్ద దెబ్బ తీసి కుదేలు చేసింది. రాబడి లేక ఆ సంసారపు ఆర్థిక స్థితి రోజు రోజుకీ సమస్యగా పరిణమించింది. అటువంటి పరిస్థితుల్లో యిక చదివేందుకు అవకాశం లేక, చదువుకి స్వస్తి చెప్పి ఉద్యోగాన్వేషణలో పడ్డాడు సుబ్బారావు.

రోజులు, నెలలు ఆఫీసర్ల యిళ్ళ చుట్టూ కాళ్ళరిగిపోయేట్టు తిరిగాడు. ఫలితం మాత్రం శూన్యం! పాపం కొద్ది రోజుల్లో సుబ్బారావు ఎంతగా మారిపోయాడు? 'కుటుంబ బాధ్యత' అనే భయం మనసులో వుంచుకుని రోజు రోజుకీ బలహీనుడై పోయాడు. మనిషి చాలావరకు శుష్కించి పోయాడు.

ఎప్పుడూ ఏవో ఆలోచనలతో సతమత మవుతుండే వాడు. ఒక్కొక్కప్పుడు నిద్రలో కలవరింతలతో కాలం గడిపే వాడు।

"ఒరేయి వాసూ....। నేను దౌర్భాగ్యుణ్ణిరా। చెల్లెలు సంపాదించే జీతం మీద ఆధారపడి బ్రతుకుతున్నానురా। ఒక ఆడకూతురి ఆసరా అవసరం లేకుండా జీవించ లేని, అప్రయోజకపు గబ్బిలాన్నయి పోయానురా నేను। నా అంతటి దురదృష్ట జాతకుడు యింకెవడేనా వుంటాడా చెప్పు....? ఎంతో పాపం చేసుకుంటేనే గాని, నాలాంటి నిష్ప్రయోజకుడు పుట్టడు. చదువుండి గూడా చవటనయ్యాను. అవును....నిజంరా....నేను జీవచ్ఛవాన్ని!" అంటూ వల వలా ఏడ్చే వాడు.

నాన్నగారు బ్రతికుండగానే టైపు, షార్టుహేండు నేర్చుకున్న లలిత మాత్రం ఓ చిన్న ఉద్యోగం సంపాదించుకో గలిగింది. ఆమె తెచ్చే కొద్దిపాటి జీతం మీద ఆరుగుకు ఆధార పడాలి! అందరి కంటే పెద్దవాడయుండి, సంసార బాధ్యతను వహించాల్సింది పోయి, తిరిగి తను గూడా చెల్లెలు సంపాదన మీదే బ్రతకాల్సిన గతి లిగినందుకు, తన్ను తాను నిందించుకుంటూ కుమిలిపోయే వాడు.

అసలే భర్త వియోగం, దారిద్ర్యం వీటి బాధల్లో నలిగి పోతున్న సీతమ్మ

**బాధ్యతల కోసం పట్టాలు పుచ్చుకొని ఎన్నటికీ తీరని నిరుద్యోగ సమస్యతో బాధలకు గురైన వ్యక్తులు మారణాయుధాలను చేపట్టే పరిస్థితి ఏర్పడినప్పుడు దేశ పురోభివృద్ధి ఏమౌతుంది**

గారికి, పెరిగి పెద్దవాళ్లు కావల్సిన పిల్లల బంగారు భవిష్యత్తు యిలా అయినందుకు, మానసిక బాధతో మరింతగా దెబ్బ తిని మంచం పట్టింది. పెళ్ళి పేరంటమై వైవాహికానంద జీవితపు అచులకో వుండాల్సిన కుమార్తె లలిత-బాధ్యత అనే కొయ్యకు తగిలి నలిగిపోవడం—ఇవన్నీ సీతమ్మగారి పాలిట సమ్మెట దెబ్బలయి కృంగదీస్తున్నాయి.

ఒకరోజు వున్నట్టుండి సుబ్బారావుకి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజ్ ఆఫీసునుంచి యింటర్వ్యూ కార్డు వచ్చింది. ఆ రోజు అతని ఆనందానికి అవధులు లేవు।

"చెల్లాయ్....చెల్లాయ్...."

ఆనందంలో తూగిసలాడే అన్నయ్య దగ్గరికి వచ్చి "ఏమన్నయ్యా!" అంది మామూలుగా.

''నాకు ఎంప్లాయిమెంటు ఎక్చేంజ్ ఆఫీసు నుంచి 'కాల్ లెటరు' వచ్చిందమ్మా!'' ఆగాడు. ఊపిరి తీసుకున్నాడు. అతని మాటల్లో అవ్యక్తమయిన ఆనందం కనబడుతుంది. చెల్లెలు ముఖంలోకి గర్వంగా చూడటానికి ప్రయత్నించాడు. కాని, పాలిపోయిన ఆ కళ్ళ అంచుల్లో నీళ్ళు....

''చాలా సంతోషం అన్నయ్యా! ఇన్నాళ్ళకు భగవంతుడు మనయందు కనికరించాడు.'' ఆమెకు కొండంత ధైర్యం కలిగింది. అన్నయ్యకు తప్పకుండా ఉద్యోగం అవాలని మనసులో దేవుణ్ని మొక్కుకుంది.

వందలకు వందలు గుమ్మరిస్తున్నా, 'కాల్ లెటర్సు' రావటం లేదని చింతిస్తున్న వారున్న యీ కాలంలో, డబ్బూ-పలుకుబడీ యీ రెండూ లేని సుబ్బారావు లాంటి అతి సామాన్యుడికి అప్రయత్నంగానే 'కాల్ లెటరు' వచ్చింది. అటువంటి సందర్భంలో, ఆ యింట్లో వాళ్ళంతా పండగనాటి ఆనందం అనుభవింపారంటే, యిందులో ఆశ్చర్యపడి పోవాల్సిన అవసరం ఏమీ లేదు!"

హడావిడిగా బయటకు పోయిన సుబ్బారావు, సాయంత్రానిగ్గాని తిరిగి రాలేదు. దీపాలు వెలిగించే వేళకు యిల్లు చేరుకున్నాడు. వస్తూనే మంచం మీద రోగంతో బాధపడే తల్లి వద్దకు వెళ్ళి—

''అమ్మా!'' అని పిలిచాడు.

''ఏం బాబూ?'' నూతిలోంచి బయటకు వినిపిస్తున్న నీరసతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది ఆ మాటల్లో. అసలే ఆమె జబ్బు మనిషి. దానికి తోడు దారిద్ర్యపు బాధ, పిల్లల బ్రతుకులు....ఇవన్నీ ఆమె మనసులో వున్న దిగులు మాత్రలు!

చెప్పాల్సిన విషయం మరచిపోయి, తల్లి ఆరోగ్యం గురించీ, చిన్నప్పుడు తన్ను పెంచిన తీరు, ఇప్పుడామె అనుభవిస్తున్న వేదన....వీటి ఆలోచనల్లో వుండిపోయాడు.

"ఏమిటి నాయనా?" స్వరం పెంచింది. దగ్గొచ్చిండి. ఆయాసంతో కాస్త గింజుకుని లేవబోయింది.

చప్పున సుబ్బారావు తేరుకున్నాడు.... తల్లిని సరిగా పడుకోబెట్టి, ప్రక్కనున్న విసనకర్ర అందుకుని విసురుతూ—

''ఏం లేదమ్మా! అదే ఎంప్లాయిమెంటు ఆఫీసుకు వెళ్ళి వివరాలు కనుక్కున్నాను. 'శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ' అని దైరీఫాం ప్రాంతంలో వుందిట. . అందులో గుమస్తా వుద్యోగానికి నాతో పాటు మరో యిద్దరికి గూడా లెటర్సు పంపించారట....జీతం రెండొందలు వుండొచ్చు....'' అంటూ చెప్పుకు పోతున్నాడు.

అతడి మాటల్లో తృప్తి....కళ్ళల్లో



కోటి దీపాల కాంతి....మనసు నిండా సంతోషం....

ఆమె అలా కొడుకు మొహంలోకి చూస్తూ రెండు కన్నీటి బొట్లు రాల్చింది. అవి మాత్రం ఆనంద బాష్పాలు....ఇన్నాళ్ళకు కొడుకు నవ్వు మొహంతో వుండటం చూసిన ఆమె పాలిపోయిన పెదవులపై ఇంద్ర ధనస్సులా ఓ చిన్న చిరునవ్వు వెలిగింది.

ఆ మర్నాడే ఆతనికి యింటర్వ్యూ!

ఆనందం, ఆలోచనలు, భయం, ఆశ యివన్నీ అతని మనసులో ప్రవేశించి, ఆ రాత్రికి అతణ్ణి భోజనం చేయనీయకుండా చేసాయి.

అతని మెదడులో యింటర్వ్యూ హోరు ఏదో లోకానికి లాక్కుపోయింది. రేపటి భవిష్యత్తులో వుండే అందమైన సుఖం కోసం—ఆరోజే అతని మనసులో 'రేపు'ను సృష్టించుకుని, ఆ సృష్టిలో కనిపించే పూలబాట వంటి బ్రతుకును త్వరగా లేచి అందుకోవాలనే తీయనైన

కోర్కెతో—'నిన్న' లోని బాధ మరచి పోవాలని రంగు రంగుల అందమైన కలల్లో నిద్రపోయాడు సుబ్బారావు.

* * *

ఇంటర్వ్యూకి వెళ్ళాడు.

''గుడ్ మార్నింగ్ సర్!''

''మార్నింగ్! ఊఁ....నీ పేరేఁవిటి?''

కళ్ళద్దాలు తీసి రుమాలుతో తుడుచుకుంటున్నాడు. పెరీకాట్ దుస్తుల్లో దబ్బపండు వంటి అతని ఛాయ మిలమిలా మెరుస్తోంది. రింగులు తిరిగిన ఆ జుత్తు, అతని ఆఫీసరు గిరికి ఓ ప్రత్యేక ఆకర్షణ! సమాధానం కోసం ఎదురు చూస్తున్నాడు.

''అదృష్టవంతులు....'' అనుకున్నాడు సుబ్బారావు.

''టెల్ మి యువర్ నేమ్?'' కాస్త గట్టిగా అడిగాడు కళ్ళద్దాలు పెట్టుకుంటూ.

''సుబ్బారావండి.'' భయ భయంగా అన్నాడు.

''ఏం చదువుకున్నావు?''

(నేను నీ దగ్గరకు వచ్చానని ఏకవచన ప్రయోగం చేస్తావు?....ప్చ్! ఏం చేస్తాను? అవసరం నాది- అవకాశం నీది!) సుబ్బారావు చెప్పబోయాడు. అంతట్లో అతనే అందుకున్నాడు.


''లెట్ మి సీ యువర్ సర్టిఫికేట్స్!'' చేయి చాచాడు.

సుబ్బారావు సర్టిఫికేట్లు అందించాడు. (భగవంతుడా....యీ ఛాన్సు నాకు దక్కనివ్వు. మమ్మల్ని కాపాడు ప్రభూ!)

''ఊఁ....; ఈ ఉద్యోగం నీకెంత వరకూ అవసరం?....'' డిటెక్టివ్ లా అడిగాడు.

ఆఫీసరు ప్రశ్నలకు ఆలోచనల పుట్టలోంచి అవసరాల కోరికలు ఝుమ్మున ముసురుకున్నాయి.

('అవసరమా' అని నెమ్మదిగా అడుగుతారా సార్? అవునండీ....నాకీ ఉద్యోగం ఎంతో అవసరం. మా నాన్నగారు చనిపోయారు. ప్రస్తుతానికి నేనే యింటికి పెద్ద వాణ్ణి. బోలెడంత సంసారం. తమ్ములు, చెల్లెలు, రోగిష్టి తల్లి. వీళ్ళంతా కుటుంబ సభ్యులు. ఇంతవరకూ సోమరిలా గడిపేను. ఈ ఉద్యోగం మీరిస్తే ఆర్థిక వత్తిడి అర్ధాకలితో దహించుకు పోయే మాకు యింతన్నం పెట్టించిన వారవుతారు. అంతేకాదు సార్ ఈ ఉద్యోగం వస్తే నేను మనిషి నవ్వుతాను. నన్ను గురించి బెంగపెట్టుకున్న అమ్మ ఆరోగ్యం కుదుట పడుతుంది. నేనూ అందరిలా మనిషి నవుతాను. అప్పుడు నన్నుగూడా అందరూ గౌరవిస్తారు ముఖ్యంగా సార్ మేమంతా మా చెల్లెలు కష్టం మీద ఆధార పడుతున్నాం అది నేను సహించలేను. అది మమ్మల్ని పోషించేందుకు నడి బజార్లోంచి వెళ్ళుతుంది. మరో విషయం సార్....దానికి పెళ్ళి చేయాలి. అవున్




సార్. దాన్నోయింటి దాన్ని చేస్తే, అమ్మ మనసుకు శాంతుంటుంది. కొంత వరకూ నా బాధ్యత గూడా తగ్గుతుంది)

"ఇంతకు ముందు ఎక్కడేనా పని చేశావా?" ఆఫీసరు ప్రశ్న ఇంతలో ఎక్కణ్ణుంచో ఫోను వచ్చింది. రిసీవరు అందుకుని సమాధానమిస్తున్నాడు ఆఫీసరు.

(గతంలో అనుభవం లేదు. కాని, యిప్పుడు నేర్చుకుంటాను. జాగ్రత్తగా పని చేస్తాను. అయ్యా మీకాళ్ళు పట్టుకుంటాను. నాకీ ఉద్యోగం యిప్పించండి కనీసం మీ యింట్లో పనివాడు .. పనివాడు వుద్యోగం యిప్పించండి సార్! చదువుకున్న వాణ్నయినంత మాత్రాన, ఒళ్ళు వంచి పని చేయటం చేతకాదా సార్ నాకు. చెప్పండి సార్....ఏంచేయమంటారు? ...మీపిల్లల్ని ఆడించమంటారా? ...పోనీ మీ కుక్కకు స్నానం చేయించమంటారా, ఫైనలియర్ వుండి పోతేనేం? బికాం సుబ్బారావు మీ కుక్కకు స్నానం చేయిస్తే అది మీ కెంత గొప్పతనం సార్! అలా చేయటం నాకు గూడా ఎంతో ఆనందం సార్! 'ఫలాన ఆఫీసరుగారి కుక్కకు నేను సేవచేస్తున్నా' నని ఎంతో ఘనంగా చెప్పుకుని సంతృప్తి పడతాను....ప్లీజ్ కనికరించండి....)

"టెల్ మి యువర్ ప్రీవియస్ ఎక్స్పీరియన్స్" ఫోనులో మాట్లాడ వలసింది అయింది కాబోలు మళ్ళీ అదే ప్రశ్న వేశాడు.

ఆలోచనల్లోంచి బయటకు వచ్చేడు. సుబ్బారావు.

''ఆఁ!....అహా....లేదు సార్ ఇంత క్రితం ఎక్కడా పనిచేయలేదు'', తడారిన గొంతుతో పొడిపొడిగా భయ భయంగా సమాధాన మిచ్చేడు.

'ఊఁ ... సరే! వర్కు మాత్రం కాస్త జాస్తిగా వుంటుంది. లేటు పెర్మిషన్సు అసలేకుదరవు నా దగ్గర తెలిసిందా?'' ఆఫీసరు గొంతు. ఈ మాటలు సుబ్బారావుకు కొండంత బలాన్నిచ్చేయి. గుండెల నిండా గాలి పీల్చుకున్నాడు.

(అలాగే సార్! పగలూ రాత్రుళ్ళూ కష్టపడి పనిచేస్తాను. మీ బజారు పనిచేయమన్నా చేస్తాను ఆఫీసు పనికిగాని. యింటి పనికి గాని ఏ మాత్రం పెండింగు వుంచను సార్!)

సుబ్బారావు తలూపాడు.

''రేపు వుదయమే వచ్చి డ్యూటీలో జాయినవ్వు!''

''అలాగే నండి....''

(దేవుడనేవాడు ఎవడేనా వుంటే-అది మీరేనండీ).

"యస్. యు కెన్ గో!''

ఫ్లష్ డోర్సు మెల్లగా తీస్తూ. మెట్లు దిగి యింటివేపు నడిచేడు. అతడు చాలా ఆనందంగా వున్నాడు సిటీబస్సు ఎక్కేందుకు డబ్బులు లేక. వేగంగా అడుగులు వేస్తున్నాడు. నొప్పెడుతున్న కాళ్ళబాధ, అతడి ఆనందాన్ని మాత్రం భంగం చేయలేక పోయింది.

''అమ్మా .... చెల్లీ ... ఒరే పిల్లకాయలూ అంతావినండి. నాకు ఉద్యోగం అయింది. రేపే డ్యూటీలో చేరుతున్నాను

సీక్రెటాలిటీ

- వ్యాపారంలో పురుషుల్ని నమ్మవచ్చునా, స్త్రీలను నమ్మవచ్చునా అనే చర్చ ప్రారంభమైంది.

''ఏ స్త్రీ కూడా రహస్యాన్ని దాచలేదు'' అన్నాడొకడు.

''అది పొరపాటు... నాకు 24 వయస్సు వచ్చినప్పటినుంచీ నా వయస్సును రహస్యంగానే ఉంచాను'' అన్నది స్త్రీ.

'కావొచ్చు. కాని ఏదో ఒకరోజున మీరు ఆ రహస్యం తప్పక బయటపెడతారు'' అన్నాడు పురుషుడు.

''మీ అభిప్రాయం సరైంది కాదు. ఇరవై ఏళ్లుగా నేను బయటపెట్టని రహస్యాన్ని, జీవితాంతం వరకూ దాయగలనని ఖండితంగా చెప్పగలను'' అన్నదా స్త్రీ.

అసమర్థుని అసహాయతకు అంతిమ ఘడియలు వచ్చాయి. ఇవాళతో నే నెదిగిపోయాను. ఎవరైనా నన్నుచూసి నవ్వటానికీ, యిప్పుడు వాళ్ళకెన్ని గుండెలుండాలి? వెధవలు .... పీచులు ... పురుగులు....'' నవ్వాడు. ఇంకా గట్టిగా నవ్వాడు ఆ నవ్వుతో ఏడుపూ పంచుకుంది భాగం. దుఃఖపూరితమైన స్వరం వేగాన్ని పుంజుకుంది.

''ఒరే సుబ్బి .... ఏంవిట్రా.... ఏంవయింది? నువ్వలా ఏడవకురా! చెప్పు.... ఏంవయింది? మాకూ ఏడుపొస్తుంది చెప్పరా!''! కొడుకు మాటలకు, ప్రవర్తనకు గాభరాపడి వలవలా ఏడ్చేసింది సీతమ్మగారు.

''అబ్బే! ఏం లేదమ్మా! ఈ ఆనందాన్నంతా ఒకసారి అనుభవించేందుకు చేప్పలేక ఏడ్చాను. ఛ! నువ్వేమీ బాధపడకమ్మా! నిజంవమ్మా....నాకు ఉద్యోగంవయింది. రేపే డ్యూటీలో చేరాలి. నన్ను వేగంగా కాస్తలేపండి. అన్నట్టు....బట్టలు బాగా మాసిపోయాయి. రేపుదయం ఓజత-ఆ హైకో బట్టలు ఉతికివుంచండి. ఎల్లుంటికైనా పనిచేస్తాయి, అన్నట్టు .... లలితా, నువ్వు నీ ఉద్యోగానికి రేపే రాజీనామా యిచ్చేయి, పావం! యీ బాధ్యతభారాన్ని మోయలేక ఎలా నలిగిపోయావో చూడు. అంచేత-రేపే విడిచిపెట్టేయి ఆ ఉద్యోగాన్ని....''

అంటూ ఆగాడు సుబ్బారావు!

లలిత ఉలిక్కిపడింది!

సీతమ్మ ఆలోచిస్తుంది!

''అదేంవిటన్నయ్యా....రేపింకా నువ్వు చేరుతావో లేదో? అప్పుడే నేనా వుద్యోగానికి తిలోదకాలిచ్చేయాలా? మంచిమాటే చెప్పావు. ఎవరేన వింటే నవ్వి పోగలరు ..'' ఆశ్చర్యాన్ని ప్రకటించింది.

''ఏయ్! అదేంకుదర్దు. నువ్వు జాబ్‌కు రిజైన్ చేసి తీరాల్సిందే!'' మరి కొద్దిగట్టిగా చెప్పేడు.

---


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141 TEL

''అసలేం జరిగింది? ఎందుకు రిజైను చేయాలి?''

''ఎందుకు చేయవు?''

''నేను చేయను!'' ఆమె నిక్కచ్చిగా చెప్పింది.

''చేసే తీరాలి!'' ఆజ్ఞాపిస్తున్నటు గట్టిగా అరిచేడు.

''చేయను.... చేయను.... చేయను!' లలిత మరీ మొండికెత్తింది.

''అవును. ఎందుకు చేస్తావులే! నీచేత ఉద్యోగం చేయిస్తూ, గాడిదలా ఖాళీగా తిరుగుతున్నందుకు, యిన్నాళ్ళూ - మన ల్నెరిగిన వారంతా చాలా హీనంగా చూశారు నన్ను. ఇవాళ నాకు ఉద్యోగం వచ్చాక గూడా, నువ్వింక పని చేస్తుంటే, వాళ్ళ దృష్టిలో నేను పురుగుకంటె చులకనగా వుండాలని కదూ నీ ఉద్దేశ్యం? ఆల్ రైట్! అలాగే కానీ! కానీ ఓ మాట.... ముందు నాకింత విషం యిచ్చి, తర్వాత నీ యిష్టాలను నెరవేర్చుకో!''

ఆవేశంలో వున్న సుబ్బారావుకి ఉప్పెనలా దుఃఖం పొంగుకొచ్చింది భోరున ఏడుస్తున్నాడు.

ఆకాశం బద్దలై పగిలినట్టు . .

తన హృదయం వేయి వ్రక్కలయినట్టు....

తన మనసు తననే తిడుతున్నట్టూను....!

* * *

అర్ధరాత్రప్పుడు సుబ్బారావు ఏడుపుకి యింట్లో అందరూ లేచారు. నిద్రలో అతని పలవరింతలు రోజూ వాళ్ళకు పరిచయమయినవే అయినా, యీ సన్నివేశం మాత్రం వాళ్ళకీ రోజు క్రొత్తే. వాళ్ళ కేకలకు ఒకింతగాని లేవలేదు సుబ్బారావు.

''బాబూ సుబ్బీ....'' ఆదుర్దాగా పిలిచింది తల్లి.

''అన్నయ్యా .. !''

''పెద్దన్నయ్యా....!'' అంటూ చిన్నవాళ్ళందరూ భయంగా పిలుస్తున్నారు.

అంతా మంచం చుట్టూ చేరారు!


వాళ్ళ కేకలకు, కుదుపులకు సుబ్బారావు తేరుకుని—స్వప్నాల్లోంచి, వూహల్లోంచి దిగి మెల్ల-మెల్లగా జారుకున్నాడు.

వాస్తవిక ప్రపంచం అతని కళ్ళ ముందు యిపుడు నిలచింది.

''ఊఁ ...ఏఁవిటి.. .ఏం జరిగిందీ?'' లీలగా ఏదో జ్ఞాపకం వస్తోంది. కరిగిపోయిన కలలోని జరగని సత్యాలు అతన్ని వెక్కిరించినట్టనిపించింది.

''ఏఁవిటన్నయ్యా... ఏం జరిగిందీ?'' లలిత ఆదుర్దాగా అడిగింది. సీతమ్మగారు కొడుకు పరిస్థితికి ఝడుసుకొని. అనుమానం కలిగి దృష్టితీసింది.

తెగిన గాలిపటంలా విచ్చలవిడిగా చీకటిలాంటి కోర్కెలతో యింతవరకూ విహరించిన అతని మనసు పూర్తిగా అప్పటికి అతని వశమయింది.




"ఊఁ....ఏం లేదు, ఏదో పీడకల.... అంతే .... నా కేం పర్వాలేదు. మీరు వెళ్ళి పడుకోండి " తడబడుతూ చెప్పాడు.

దిగులుగా ఎవరి స్థానాల్లోకి వారు కదిలారు.

పాపం అతని కోర్కెలన్నీ ఆ అమాయకపు మనసులో రంగుల రాట్నంలా తిరిగి తిరిగి అలసిపోయి ఒకచోట ఆగిపోయాయి. చెమర్చకముందే రెండుకళ్ళూ మూసుకున్నాడు.

* * *

ఉదయం ఎనిమిది గంటలయ్యేసరికి సుబ్బారావు యింటర్వ్యూకి వెళ్ళవలసిన ప్రదేశానికి బయలుదేరాడు.

"సుబ్బీ! కనక మహాలక్ష్మిని ఓసారి దర్శనం చేసుకుని వెళ్ళు. తప్పకుండా జయం కలుగుతుంది" మెల్లగా నడుస్తూ, గుమ్మంవరకూ వచ్చి కేకేసింది తల్లి!

సుబ్బారావుకి ఆ మాటలు వినిపించాయో లేవోగాని, వెనక్కి చూడకుండా హుషారుగా నడవసాగాడు.

* * *

సాయంత్రం లలిత ఆఫీసునుంచి యింటికొచ్చేసరికి, సుబ్బారావేదో డైరీలో వ్రాసుకుంటున్నాడు. ఉద్యోగం సంగతి ఏమయిందని తెల్సుకోవాలనే కోరిక మనసులో కలుగుతున్నా, అతన్ని డిస్టర్బు చేయటం యిష్టంలేక లోపలకు వెళ్ళిపోయింది.

కొద్దిసేపటికి సుబ్బారావే చెల్లెల్ని పిలచి, డైరీలో ఓ పేజీ తెరచి, అది చదువుకోమని చెప్పి అక్కడ్నుంచి కదిలాడు.

అన్నయ్య వైఖరికి లలితకు అనుమానంతోపాటు భయం కలిగింది.

''ఇంటర్వ్యూ సంగతి చెప్పలేదేం చెప్మా'' అంటూ ఆశ్చర్యపోయింది.

చేతిలో బరువుగా వ్రేలాడుతున్న డైరీ గుర్తుకొచ్చింది. వెంటనే ఆమె కళ్ళు సుబ్బారావు చూపించిన ఓ పేజీలోని అక్షరాలవేపు పరుగెత్తాయి.

''చెల్లెలు మీద ఆధారపడి బ్రతుకు తున్న అసమర్ధతతో కుమిలిపోతున్న నాకు, ఒక సమయాన్న ఉద్యోగం దొరికే అవ కాశము పరుగెత్తు కొచ్చింది. ఇంటర్ వ్యూకి వెళ్ళవలసిన స్థలానికి వెళ్లేను. కాల్ లెటర్సు పంపబడిన తతిమ్మా వాళ్ళు మాత్రం రాలేదు. నిజానికి నాకు చాలా ఆనంద మనిపించింది. కాని, ఆపరిసర ప్రాంతాల్లో బర్మా కాందిశీకుల యిళ్ళు విశాఖ వాలీ స్కూలు తప్ప మరేమీ నాకు కనిపించలేదు. ఆఫీసు కోసం గంటల కొలది వెదికాను. నా ఉత్సాహం చల్లబారి పోయింది. చివరికా స్కూలు వాచ్ మెన్ కనిపించేడు. అతనికి విషయం చెప్పేను. ఆఫీసు ఎక్కడుందో చెప్పమన్నాను. మీసాల చాటున తను వుద్యోగం చేస్తున్నాననే గర్వాన్ని పొదిగించి నవ్వేరూ, 'ఆ కంపెనీ రెణ్లెల క్రితమే ఎత్తేశారు. అబ్బాయ్! అసలెవడు చెప్పాడు బాబూ! అదింకా యిక్కడే పనిచేస్తుందని అందులో ఉద్యోగాలు ఖాళీలున్నాయనీను....' అంటూ అతడు గడగడా యింకా మాట్లాడుకు పోతున్నాడు. ఆ మాటలు విన్న నా మీద, ఎవరో పిడుగు వేసి నట్టని పించింది. నా కాలి క్రిందనేల నాకుతెలీకుండా జారి పోతున్నట్టుని పించింది. ఏడుపొచ్చినంత పనయింది. నా కళ్ళల్లో నీళ్ళు యింకి పోయి చాలా రోజులయింది.... వెనక్కు తిరిగొచ్చేస్తుంటే. యింటినుంచి బయలుదేరినప్పుడు గుమ్మం వద్దనిల్చుని మాట్లాడే అమ్మ జ్ఞాపకం వచ్చింది ...

అవును! అమ్మ కనకమహాలక్ష్మి గుడికి వెళ్ళమంది....

వెళ్ళటం నేనునిర్లక్ష్యం చేశాను.....

వెళ్ళతే జయం అవుతుందంది ...

వెళ్ళలేదు....

జయం అవలేదు ...!''

సుబ్బారావు మనసుఏంక చదవలేక పోయింది లలిత. ఆమె కళ్ళల్లోంచి వుబికే నీళ్ళధార భూమాతను కౌగిలించు కుంటూంది. ఆ యింట్లో ఆ రాత్రి నుంచే సుబ్బారావు జాడలేదు. ఎక్కడికి ఏ అన్వేషణ గురించి వెళ్ళిపోయాడో గాని— కొడుకు కనిపించని బాధకు తట్టుకోలేక సీతమ్మ ప్రాణాలు విడచింది. ఆ కుటుంబంలోని అందరూ గోరుచుట్టుపై రోకలి పోటులాంటి యీ దెబ్బకు మరింత కృంగి పోయారు.

నాల్గు సంవత్సరాలనంతరం లలిత రెండో తమ్ముని పరీక్ష ఫలితాల గురించి పేపరు చూస్తుండగా. రెండవ పేజిలో పెద్దసైజులో సుబ్బారావు ఫొటో పడింది. ఫొటో చూసిన లలితకు మెరుపు తీగె మెరిసినట్టని పించింది. ఆత్రంగా ఫొటో క్రింద వ్రాసిన అక్షరాలు చదివింది.

''ప్రముఖ నక్సలైటు నాయకుడు శ్రీ సుబ్బారావు గుమ్మలక్ష్మి పురం ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులకు దొరికి పోయారు ప్రభుత్వం యితనికి మరణ శిక్ష విధించింది....!''